జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
శుక్రవారం, అక్టోబరు 4, 2024 3 పేజీలు



# శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## ఏసీపీ శ్రీనివాస్

బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 03 :- దేవి శరన్నవరాత్రుల సందర్భంగా నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈనెల14 వరకు శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనల నోటిఫికేషన్ అమలులో ఉంటుందని బోధన్ ఏసిపి శ్రీనివాస్ తెలిపారు.గురువారం బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో డిజే సౌండ్ యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ డిజె సౌండ్ యజమానులు శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించి నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ సీఐ వెంకట్ నారాయణ,రూరల్ సీఐ విజయ్ కుమార్,ఎస్సై సాయన్న, డీజే యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# హున్సాలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 03 :- సాలుర మండలం హున్సా గ్రామంలో బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రమంలోని హనుమాన్ అలయం వద్ద మహిళలు రంగురంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మలతో బతుకమ్మ ఆటను కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫ్యామిలీ డిజిటల్ కార్డులు



బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 03 :- రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన వన్ నేషన్ వన్ కార్డులో భాగంగా ప్రతి ఒక్కరికీ ఫ్యామిలీ డిజిటల్ కార్డును అందిస్తామని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు.గురువారం బోధన్ మండలంలోని లంగ్డాపూర్,పట్టణంలోని 25వ వార్డు లో సర్వే నిర్వహించారు.ప్రభుత్వం అందించే రేషన్,ఆరోగ్యశ్రీ,మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు లాంటి సంక్షేమ పథకాలన్నింటికి డిజిటల్ కార్డు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో బోధన్ తహశీల్దార్ విఠల్,మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ,ఎంపీడీఓ బాల గంగాధర్,ఎంపీఓ మధుకర్ కాంగ్రెస్ నాయకులు పీసీసీ డెలిగేట్ గంగా శంకర్,మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పాషా మొయినుద్దీన్,మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అవసరమన్న మేయర్

ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో : నగరంలోని 16 మరియు 20 డివిజన్ లలో సుమారు 20 లక్షల మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులకు నగర ఎమ్మెల్యే తో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశంలో విడుదల చేసిన జనరల్ ఫండ్ తో అన్ని డివిజన్ లలో 10లక్షల నిధులతో పనుల ప్రారంభోత్సవానికి కృషి చేస్తునమని అన్నారు.

అలాగే నగర అభివృద్ధికి ప్రభుత్వాల సహకారం అవసరమని 14, 15 ఫైనాన్స్ కమిషన్ నిధుల బకాయిల విడుదలకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ప్రత్యేక చొరవ తీసుకోని నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.తేనె సాయిబాబా మందిరం ముందు లైన్ లోని బ్యాంకు కాలనిలో 10 లక్షల జనరల్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను, 16 డివిజన్ దుబ్బ లోని ఎం కే గార్డెన్ ముందు లైన్ లో ముందు లైన్ లో 10 లక్షల జనరల్ నిధులతో సీసీ రోడ్డు సిసి డ్రైనేజ్ పనులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు న్యాలం రాజు, పంచరెడ్డి ప్రవళిక, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శన్ రెడ్డి , అసిస్టెంట్ ఇంజనీర్ పావని కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని కలిసిన బోధన్ బీజేపి నాయకుడు

బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 03 :- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను బోధన్ బీజేపి నాయకుడు అడ్లూరి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు.

గురువారం కరీంనగర్ లోని త్రిశక్తి ఆలయంలో కలిసి శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కేంద్ర మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసారు.

అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ బీజేపి సభ్యత్వంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేటట్లు పార్టీ శ్రేణులు పని చేయాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపి అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందే విధంగా కార్యకర్తలు కృషీ చేయాలని, పార్టీ బలోపేతం కోసం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.




# పోలీసుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా న్యాయవాదుల నిరసన

## నేడు విధులకు దూరం
## జిల్లా కోర్టు ఎదుట బార్ అసోసియషన్ అందోళన

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :.. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో న్యాయవాది గా ప్రాక్టీస్ చేస్తున్న మహమ్మద్ అబ్దుల్ కలీమ్ పై పోలీసుల భౌతిక దాడి అత్యంత హేయమైన చర్యగా నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆక్షేపించింది.గురువారం జిల్లాకోర్టు ప్రాంగణంలోని సమావేశపు హల్ లో నిర్వహించిన బార్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంలో సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, వి.భాస్కర్, పరుచూరి శ్రీధర్ ,మద్దెపల్లి శంకర్ లు మాట్లాడుతూ చట్టప్రకారం విధులు నిర్వహించాల్సిన పోలీసులు చట్ట విరుద్ధంగా వ్యవహరించడం క్షమించరాని నేరాలని వారు స్పష్టంచేశారు.చట్టాలు బలమైన ఆయుధాలని ,వాటి ప్రకారమే తప్పు చేసిన,చట్టాన్ని చేతిలోకి తీసుకుని చట్టవిరుద్ధంగా న్యాయవాది పై దాడి చేసి తీవ్రంగా గాయపరచిన మదన్న పెట్ పోలీసులను అరెస్ట్ చేసి చట్టప్రకారం శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల పై పోలీసుల బౌతిక దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సమాయత్తం కావలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. అనంతరం బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులపై పోలీసుల అరాచకాలు, హింస పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో మహమ్మద్ అబ్దుల్ కలీమ్ పై దాడి చేసిన మదన్నపేట్ పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధ్యులైన పోలీస్ అధికారులను తక్షణమే తక్షణమే సస్పెన్షన్ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదుల వృత్తి ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రెండు రోజులు జిలాకోర్టు ప్రాంగణంలోని కోర్టులలో విధులకు హాజరుకాకుండా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సమావేశం అనంతరం జిల్లాకోర్టు ప్రధాన ద్వారం ముందు నిలబడిన న్యాయవాదులు మదన్నపేట్ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మదన్నపేట్ పోలీసుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.దీర్ఘకాలిక పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ కార్యాచరణ రూపొందిస్తున్న దని మల్లెపూల జగన్మోహన్ మోహన్ గౌడ్ తెలిపారు. న్యాయవాదులు బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి దొన్పాల్ సురేష్,న్యాయవాదులు మధుసూదన్ రావు,కవిత రెడ్డి,మానిక్ రాజు, ఆశా నారాయణ,పడిగల వెంకటేష్, నగేష్,రవీందర్, నల్ల సుభాష్ రెడ్డి,ఇంతియాజ్, కేశవరావు ,ఆయూబ్ ,విశ్వక్ సేన్ రాజ్ ,భానుచందర్ ,తదితరులు పాల్గొన్నారు



# తప్పిదాలకు తావులేకుండా సమగ్రంగా డిజిటల్ కార్డుల సర్వే

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో : కుటుంబ సభ్యుల వివరాల సేకరణ, డిజిటల్ కార్డుల జారీ కోసం పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని డిచ్పల్లి మండలం సాంపల్లిలో, ఆర్మూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని మున్సిపల్ వార్డు నెంబర్-2 పరిధిలో కొనసాగుతున్న డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యామిలీ డేటా బేస్ ఆధారంగా అధికారులు సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా పొందుపర్చాలని అన్నారు. ఇంటి నెంబరు, చిరునామా, కుటుంబ యజమాని ఎవరు, ఇతర కుటుంబ సభ్యులకు యజమానితో గల సంబంధం వంటి వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత సమయంలోపు పైలెట్ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఏ ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా నూటికి నూరు శాతం డిజిటల్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాగా, డిజిటల్ కార్డుల పైలెట్ సర్వే కోసం జిల్లాలోని ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి రాంపూర్ గ్రామంతో పాటు ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలోని వార్డు నెం-2 ను ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బాల్కొండ సెగ్మెంట్లో బాల్కొండ మండలం శ్రీరాంపూర్, భీం%శ్రీ%గల్ మున్సిపల్ 7 వార్డును, బోధన్ నియోజకవర్గంలో బోధన్ మండలం లంగ్డాపూర్, బోధన్ మున్సిపాలిటీలోని 25వ వార్డును, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి 38, 45వ డివిజన్లను, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో డిచ్పల్లి మండలం సాంపల్లి, నిజామాబాద్ నగరపాలక సంస్థ పరిధిలోని 3వ డివిజన్ ను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి డిజిటల్ సర్వే ప్రక్రియ జరిపిస్తున్నామని కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో “స్వచ్ఛత పక్వాడ”




## స్వచ్ఛత... జీవన విధానం కావాలి : రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ సాల్వన్ సంగ

ప్రజా జ్యోతి,నిజామాబాద్ బ్యూరో : స్వచ్ఛత ప్రతి ఒక్కరిజీవన విధానం కావాలని హైదరాబాద్ రైల్వే డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ సాల్వన్ సంగ తెలిపారు. నిజామాబాద్ జంక్షన్ రైల్వే స్టేషన్ లో గురువారం “స్వచ్ఛత పక్వాడ”లో భాగంగా రైల్వే స్టేషన్ ప్లాట్ పామ్, రైల్వే ట్రాక్, తదితర ప్రదేశాలలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రైల్వే డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ సాల్వన్ సంగ మాట్లాడుతూ.... స్వచ్ఛత పక్వాడను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఒక్కరోజు కార్యక్రమంలా కాకుండా నిత్యజీవితంలో పరిశుభ్రత విధానాన్ని పాటించాలన్నారు. అపరిశుభ్ర పరిసరాల నుంచి పరిశుభ్రత దిశగా, అనారోగ్యం నుంచి ఆరోగ్య దిశగా, కాలుష్యం నుంచి స్వచ్ఛత దిశగా దేశాన్ని ముందుకు నడిపించే మహత్తర కార్యక్రమం స్వచ్ఛతా పక్వాడ అన్నారు. ప్రజల అలవాట్లలో పెనుమార్పు తీసుకువచ్చి పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీటవేసే అతిపెద్ద కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి ధర్మానాయక్, నిజామాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ సదాశివుడు, హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ సాగర్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్, అసిస్టెంట్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ దీప, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఉదయ్, నిజామాబాద్ జంక్షన్ రైల్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# దుబాయ్ లో బతుకమ్మ సంబరాలకు లక్క గోదావరి

**- తెలుగువారి ఆహ్వానం మేరకు సంబరాల్లో పాల్గొంటున్న నాగేపూర్ వాసి లక్క గోదావరి**

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో : దుబాయ్ బతుకమ్మ సంబరాల్లో నిజామాబాద్ జిల్లా వాసుకి అరుదైన గౌరవం దక్కింది. నవీపేట మండలం నాగేపూర్ గ్రామానికి చెందిన లక్క గోదావరి ఈ నెల 5న దుబాయిలో గల్ఫ్ తెలంగాణ వెల్ఫేర్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ బతుకమ్మ సంబరాలు ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసరావు పాల్గొననున్నారు. గాయని రేలారే రే కార్యక్రమంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆమె భర్త లక్క క్రాంతి కూడా గాయకుడు. ఇద్దరు గాయకుడు కావడంతో భర్త క్రాంతి భార్య గోదావరిని ఎంతో ప్రోత్సహించేవాడు. నవీపేట్ పేట మండలంతో పాటు జిల్లాలో జరిగే సాంస్కృతి కార్యక్రమాల్లో పాటలు పాడి మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. గోదావరి దుబాయ్ లో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం పట్ల నాగపూర్ గ్రామం తో పాటు నవిపేట మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.